మండలంలో టెంపుల్ టూరిజం ఏర్పాటుకు ప్రణాళిక : తహసిల్దార్ రామకృష్ణ

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోనీ టెంపుల్ టూరిజం ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని మండల తహసిల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులకు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.జీ.కే వీధి మండలంలో ఆంధ్ర తెలంగాణ ఒరిస్సా ఛత్తీస్గడ్ రాష్ట్రాలకు చెందిన భక్తులు దారకొండ దారాలమ్మ తల్లి,సీలేరు మారమ్మ తల్లి ఆలయాలకు అధికంగా వస్తున్నారని తెలిపారు. వీటితోపాటు సీలేరు ఐస్ గడ్డ,దారకొండ, దోనిగుమ్మల జలపాతాలు ఆధునికరిస్తే పర్యటకులు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వపరంగా ఈ ప్రాంతాల్లో కాటేజీలు లేవని, హరిత రిసార్ట్స్ వంటి ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి కూడా ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈమేరకు ప్రణాళిక తయారుచేసి ప్రతిపాదనలు పంపుతున్నామని పేర్కొన్నారు. అనుమతులు వస్తే టెంపుల్ టూరిజం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

జిసిసి చైర్మన్‌గా కిడారి నియామకంపై హర్షం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మెన్‌గా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచుతూ హర్షం వ్యక్తం చేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, నాయకులు పాడేరులోని ఆయన నివాసంలో చేరుకుని పుష్పగుచ్చాన్ని అందజేసి అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రావణ్ కుమార్‌పై నమ్మకం ఉంచి జీసీసీ చైర్మన్‌గా నియమించడం పై కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అరకు నియోజకవర్గం ఇన్చార్జి సివేరి దొన్నుదొరకు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ రీజనల్ బోర్డు చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడం ఆనంద దాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎం .స్వామి, మండల ప్రధాన కార్యదర్శి చినగెన్ను, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అరకు ఇన్చార్జి దున్నుదొరకు వీవోఏల వినతి

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మూడేళ్ల కాలపరిమితి ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్చార్జి సివేరి.దొన్నుదొరకు వీవోఏలు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. వెలుగులో వీవోఏలుగా ఉంటూ డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నామని, ఆ సంఘం మండల అధ్యక్షుడు భాస్కరరావు చెప్పారు. ఇప్పటికి మూడు నెలలుగా వేతనాలు లేక కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని వినతి పత్రంలో కోరామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలమెట్ట వాగుపై వంతెన నిర్మించండి మహాప్రభో...

కుడుము సారి, తమ్మంగుల పంచాయతీల ప్రజల వేడుకోలు

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని కుడుము సారి, తమ్మంగుల పంచాయతీలకు సంబంధించి లక్ష్మీపురం గొర్రెల మెట్ట గ్రామాల నడుము ఉన్న వాగుపై వంతెన నిర్మించండి మహాప్రభు అంటూ ఆ రెండు పంచాయతీలకు చెందిన గిరిజనులు ప్రభుత్వాలను అధికారులను వేడుకుంటున్నారు. ఆ పంచాయతీలకు చెందిన తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, కుడుము సారి పంచాయతీ వార్డు సభ్యుడు బోండా సింహాచలం లు శనివారం మాట్లాడుతూ తరతరాలుగా తమ పంచాయతీ లను పట్టి పీడిస్తున్న సమస్యలు రహదారి, రవాణా, వంతెన సమస్యలేనన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు పూర్తిచేసుకుని 78వ ఏట అడుగిడుతున్నప్పటికీ తమ పంచాయతీ లలో కనీస వసతులైన రహదారి, రవాణా, వంతెనల నిర్మాణానికి నేటికీ నోచుకోకపోవడం ఈ ప్రాంత ప్రజలు ఏనాడో చేసుకున్న దురదృష్టమన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది అధికారులు వచ్చి పోతున్నా, సమస్యల పరిష్కారం కోరుతూ ఎన్నోసార్లు పత్రికా ప్రకటనలు వెలువడినా తమ పంచాయతీల ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి, రవాణా, వంతెన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం, అల్పపీడన ప్రభావాల కారణంగా వర్షాలు కురిసినప్పుడు ఈ వాగు ప్రమాద భరితంగా ప్రవహిస్తూ అటువైపు గ్రామాల ప్రజలకు ఇటువైపు గ్రామాల ప్రజలతో సంబంధాలు తెగిపోతున్నాయని, ఈ క్రమంలో ఎవరికి ఆరోగ్యం బాగోలేకున్నా, పరిస్థితి విషమించి మరణాలు సంభవించినా, అత్యవసర రోగులను, గర్భిణీలను, ఆసుపత్రులకు తరలించాలన్నా ప్రాణాలకు

తెగించి ప్రమాదభరిత వాగును దాటవలసిన పరిస్థితులు ఎదురవుతున్నా యన్నారు. గత నెలలో కుడుము సారి సర్పంచ్ అనారోగ్యం కారణంగా విశాఖలో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మరణిస్తే ఆమె పార్థివదేహాన్ని గొర్రెల మెట్ట సమీప స్వగ్రామమైన భీమనాపల్లి కి తరలించేందుకు, ఆమె అంత్యక్రియలను పురస్కరించుకొని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సహా ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, దివంగత సర్పంచ్ కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు ఆమె అంత్యక్రియలకు గ్రామానికి చేరుకునేందుకు పడిన కష్టాలు అన్నీ ఇన్ని కావన్నారు. ఇటువంటి దుర్భర పరిస్థితులను అటు పాలకులు, ఇటు ఉన్నత అధికారులు దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా గొర్రెల మెట్ట వంతెన నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు.

మాతా, శిశు మరణాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

వైద్యాధికారులు, ఎయన్‌యంలు, ఆశ వర్కర్లతో ఐటీడీఏ పీఓ సమావేశం

విశాలాంధ్ర-రంపచోడవరం : ఏజెన్సీలోని మాతా, శిశు మరణాలు సంభవించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యత సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారు లతో, ఎయన్‌యంలతో, ఆశ వర్కర్లతో మాతా, శిశు మరణాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో మాతృ మరణాలు, శిశు మరణాలు సంభవించకుండా

ఎప్పటికప్పుడు గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి సుఖవంతమైన డెలివర్లు చేయాలని అన్నారు. ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రస్తుతం ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సుమారు ఎంతమందికి గర్భిణీ స్త్రీలు డెలివర్లు చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని ప్రభుత్వ ఆసుపత్రులలో సుఖాంతమైన డెలివర్లు గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా గర్భం దాల్చినప్పటి నుండి మంచి ఆహారం గురించి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో మాతృ మరణాలు, శిశు మరణాలు నిర్మూలించే బాధ్యత సంబంధిత వైద్యాధికారులపై ఉందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడియం & హెచ్ఓ జి.శిరీష, ఏరియా ఆసుపత్రి ఆర్ యం వెంకట ఇందిరా, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ టి.శేషారెడ్డి, డాక్టర్ ఆదిలక్ష్మి, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు, సూపర్వైజర్స్, ఎయన్‌యంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సీలేరులో బిఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు జలవిద్యుత్ కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ 4జీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. సీలేరుకు 3 కిలో మీటర్ల దూరంగా గల జలవిద్యుత్ కేంద్రంలో గతంలో బిఎస్ఎన్ఎల్2జీ సేవలు మాత్రమే ఉండేవి. ఇది కూడా అంతంత మాత్రమే. సీలేరులోనూ ఇదే పరిస్థితి. జలవిద్యుత్ కేంద్రం నుంచి ఎక్కడైనా ఫోన్ మాట్లాడాలన్నా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. దీంతో ఏపీ జెన్‌కో అధికారులు జలవిద్యుత్ కేంద్రంలో ప్రత్యేకంగా ఒక టవర్ ఏర్పాటు చేయాలని బిఎస్ఎన్ఎల్ అధికారులు కోరారు. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక జలవిద్యుత్ కేంద్రంలో 4జీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఈఈ రాజేంద్రప్రసాద్, జెన్‌కో సిబ్బంది బిఎస్ఎన్ఎల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

అస్వస్థతతో హాస్టల్ విద్యార్థి మృతి

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో భీంపోలు పంచాయతీ కేంద్రంలో ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాలలో అస్వస్థతకు గురై విద్యార్థిని శనివారం మృతి చెందింది. బాలిక ఏడవ తరగతి విద్యనభ్యసిస్తున్న జన్ని వైశాలి (14) అనే ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి తెలిపారు. శనివారం ఉదయం కొద్దిగా కళ్ళు తిరుగుతున్నాయని చెప్పగా భీమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీసుకు వెళ్లమని అప్పటికే పరిస్థితి విషమించినట్లు తెలిపారు. అనంతరం ఈ బాలికను శృంగవరపుకోట సిహెచ్‌సి తరలించిన తెలిపారు. ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. మృతిచెందిన బాలిక గొట్లపాడు గ్రామానికి చెందిన జన్ని లచ్చయ్య సన్యాసమ్మ దంపతులకు రెండో సంతానంగా ఉందన్నారు. ఈవిద్యార్థిని మృతిపై అనంతగిరి ఎస్సై డి శ్రీనివాసరావు కేసు నమోదుచేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. అనంతగిరి అదనపు గిరిజన సంక్షేమ అధికారి వెంకట రమణ ఆసుపత్రికి చేరుకొనీ బాలిక మృతిపై ఆరా తీశారు. అదేవిధంగా మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నేలవేణి, గుమ్మకోట సర్పంచ్ పాగి అప్పారావు, ఎంపీటీసీలు తౌటి నాయుడు, అశోకు, టోకూర్ సర్పంచ్ మోష్యా తదితరులు బాలిక మృతి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

నిధులు దుర్వినియోగంపై దర్యాప్తు చేపట్టాలి

స్పందనలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు

విశాలాంధ్ర-జీకే వీధి : స్థానిక మండల పరిషత్‌కి ప్రభుత్వం మంజూరు చేసిన 13,14,15 ఆర్థిక సంఘం నిధుల దర్యాప్తుకి స్పందనలో పిర్యాదు చేసిన, గాలికొండ ఎంపిటిసి, బుజ్జి బాబు, అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం గూడెం కొత్తవీధీ మండల పరిషత్‌కి ప్రభుత్వం, మంజూరు చేసిన, 13,14,15, జనరల్, ఆర్థిక నిదులపై సమగ్రంగా దర్యాప్తుచేసి శ్వేతపత్రం, విడుదల చేయాలని కోరుతూ, 8-11-2024 శుక్రవారం పాడేరు స్పందనలో కలెక్టర్‌కి, వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఈసందర్భంగా గాలికొండ ఎంపిటిసి అంపురింగి బుజ్జి బాబు, విలేకరులకు,పంపిన పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ, 2021 నుండి 2024వరకు మండల పరిషత్‌కి ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, ఎంపిటిసిలకు చెప్పకుండా ఎంపిపి, ఎంపిడిఓ, సంబంధించిన అధికారులు, వారి ఇష్ట రాజ్యంగ, నిదులు స్వాహా చేసారని అన్నారు.జనరల్ బాడీ సమావేశంలో ఎంపిటిసిలు, అడిగితే ఎంపిపి, ఎంపిడిఓ, సమాధానం చెప్పకుండా దాటి వేయటం జరిగిందని అన్నారు,13,14,15 ఆర్థిక నిధులు పక్కదారి పుట్టిందని అనుమానం వ్యక్తం చేశారు. అందుకు మండల పరిషత్ నిదులపై జిల్లా అధికారులు సమగ్రంగా దర్యాప్తు జరిపి, బాధ్యులైనవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, నిదులపై శ్వేతపత్రం విడుదల చేయాలని కలెక్టర్‌ని కోరగా, కలెక్టర్ దర్యాప్తు చేయిస్తామని ఆయన తెలిపారు.

13, 14, 15 ఆర్థిక సంఘం నిధులు స్వాహాపై శ్వేతపత్రం విడుదల చేయాలి

వైస్ ఎంపీపీ ఆనందరావు, ఎంపీటీసీలు నాగమణి, సరస్వతి



విశాలాంధ్ర-జీ కే వీధి : 2021 నుండి 2024 సంవత్సరాల కాలంలో వచ్చిన 13, 14, 15వ, ఆర్థిక సంఘం నిధుల స్వాహాపై శ్వేత పత్రం విడుదల చేయాలని వైస్ ఎంపీపీ ఆనందరావు, ఎంపీటీసీ సభ్యులు నాగమణి, సరస్వతి అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ మండలంలోని 13, 14, 15, ఆర్థిక సంఘం నిధులతో పాటు సాధారణ నిధులు పక్కదారి పట్టాయని, ఎంపిటిసి లకు తెలియకుండా అభివృద్ధి పనులు చేయకుండా ఇష్టారీతిన నిధులు స్వాహా చేశారని ఆరోపించారు. ఈ విషయమై మండల సర్వసభ్య సమావేశంలో ప్రశ్నిస్తే దాటవేత ధోరణిలో సమాధానం చెబుతున్నారన్నారు. ప్రభుత్వం మంజూరుచేసిన 13, 14, 15 ఆర్థిక సంఘం, సాధారణ నిధులపై సమగ్రంగా విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని వారు కోరారు.

విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

ఆశ్రమ పాఠశాల బియ్యం పక్కదారిపై దర్యాప్తు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-పార్వతీపురం : ఐటిడిఏ పరిధిలోగల ఉలిపిరి గిరిజన సంక్షేమ బాలిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన బియ్యం పక్కదారిపై అధికారులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. శనివారం ఏటిడబ్ల్యూ సురేష్‌బాబు ఉలిపిరి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ముందుగా ఆశ్రమ పాఠశాలలో ఉన్న స్టాక్ రూము రికార్డులను పరిశీలించారు. శుక్రవారం పార్వతీపురం నుంచి ఉలిపిరి ఆశ్రమ పాఠశాలకు ట్రాక్టర్‌పై 90 బస్తాల బియ్యం తరలిస్తుండగా మార్గమధ్యలో విక్రంపురం గ్రామంలో ఒక ఇంట్లోకి 35 బస్తాలు బియ్యం తరలించినట్లు వార్తలు రావడంతో అధికారులు స్పందించారు. దీంతో అధికారుల ఆదేశాలు మేరకు ఏటిడబ్ల్యూ దర్యాప్తుకు వచ్చినట్లు తెలిపారు. ప్రతి నెల రేషన్ పంపిణీలో భాగంగా ఈనెల 90 బస్తాలను పార్వతీపురం నుంచి జిసిసి ద్వారా పాఠశాలకు తీసుకు వెళ్లేందుకు వార్డెన్ ట్రాక్టర్ సహాయంతో తీసుకువచ్చారని తెలిపారు. జిసిసి వారు వాహనం లేకపోవడంతో వార్డెన్లే రేషన్ తమ పాఠశాలకు తీసుకువెళ్లేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా

ట్రాక్టర్ సహాయంతో 90 బస్తాలు బియ్యండి తరలిస్తుండగా అధిక లోడ్ కావడంతో ట్రాక్టర్ నడపడానికి ఇబ్బంది పడడంతో విక్రంపురం గ్రామంలో 35 బస్తాలు బియ్యం దించివేసి మరల రెండోసారి ఆ బస్తాలను తీసుకువెళ్లేందుకు అలా చేశారని తెలిపారు. ఇంతలోనే అధికారులకు సమాచారం రావడంతో ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పాఠశాలలో స్టాక్ రూమ్ లో ఉన్న బియ్యం రికార్డులను పరిశీలించి ఆ 35 బస్తాలతో కలిపి రికార్డు సక్రమంగా ఉందని ఏటిడబ్ల్యూ నిర్ధారించారు. పాఠశాలలో జరిగిన ఈ విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి ఉన్నత అధికారులకు నివేదికలు సమర్పిస్తామని ఆయన తెలిపారు.

విద్యా ప్రమాణాలపై దృష్టి సారించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : వసతి గృహాల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుకు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. పల్లె నిద్ర, గ్రామ దర్శిని కార్యక్రమంపై శనివారం అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె నిద్ర ప్రత్యేక అధికారుల నివేదికలను అనుసరించి విద్యా ప్రమాణాలపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. విద్యా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా విద్యార్థుల ఉన్నతికి అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వసతి గృహాల్లో పిల్లల ఆరోగ్య రికార్డు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. నిర్దేశిత సమయంలో వైద్య సేవల వివరాలు పొందుపరచాలని, ఆరోగ్య అంశాల్లో ఎటువంటి జాప్యం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. దోమల బెడద లేకుండా కిటికీలకు మెష్ లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.



విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు క్రీడలు ఆడించాలని ఆయన పేర్కొన్నారు. వసతి గృహాల్లో ప్రతి ఉపాధ్యాయుడు ఒక తరగతిని దత్తత తీసుకోవాలని, తద్వారా పర్యవేక్షణ లోపాలు నివారించవచ్చని చెప్పారు. సీతంపేట ఐటిడిఏ నిర్వహిస్తున్న సూపర్ 60 బ్యాచ్ లో పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని విద్యార్థులను చేర్చాలని ఆయన సూచించారు. ఆశ్రమ పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత నివారణకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఆయన జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. పల్లె నిద్ర, గ్రామ దర్శిని కార్యక్రమంపై డాక్యుమెంటేషన్ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈటెలి కాన్ఫరెన్స్ లో పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, పాలకొండ సబ్ కలెక్టర్ ఎస్ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సాక్షి బ్యూరో చీఫ్ సూరిబాబుపై అక్రమ కేసు బనాయించడంపై ఏపీయుడబ్ల్యూజె ఖండన

విశాలాంధ్ర-బెలగాం : ఉమ్మడి విజయనగరం జిల్లా సాక్షి బ్యూరో చీఫ్ అల్లు సూరిబాబుపై అక్రమంగా కేసును బనాయించడం పై ఎపియుడబ్ల్యూజె (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్) పార్వతీపురం మన్యం జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఈమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి విజయనగరం జిల్లా సాక్షి బ్యూరో చీఫ్ అల్లు సూరిబాబుపై అక్రమంగా కేసును బనాయించారని, చల్లా కనకారావు అనే వ్యక్తి సాక్షి బ్యూరో చీఫ్ పై అన్యాయంగా ప్రైవేటు కేసును సాలూరు

పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసివున్నారని, ఆ ఫిర్యాదు మేరకు సాలూరు పోలీసులు సూరిబాబుపై అన్యాయంగా నమోదు చేసిన కేసును వెనక్కి తీసుకోవాలన్నారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఇకమీదుట తావు ఇవ్వకుండా అరికట్టాలని ఎపియుడబ్ల్యుజె మన్యం జిల్లా శాఖ తరుపున ఖండిస్తున్నామన్నారు. అక్రమ కేసు బనాయించిన కనకారావుపై చర్యలు తీసుకోవాలని ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసుశాఖ పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పార్వతీపురం ప్రింటు మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాత్రుని కోనేరు సుందరీకరణ ఏమైందో...!

పాలకవర్గం ఆమోదించినా మొదలుకాని పనులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్థానిక మున్సిపాలిటీలోని ఒకటీ రెండు వార్డుల పరిధిలోగల ఎంతో పేరు ప్రఖ్యాతలు కలిగిన పాత్రుని కోనేరును సుందరీకరణ చేయాలని కోరుతూ రాయఘురు కుటుంబ సభ్యులతో పాటు జగన్నాధపురం ప్రాంత ప్రజలు అప్పటి జిల్లా కలెక్టర్ ను,మాజీ శాసనసభ్యులు అలజంగి.జోగారావును కోరగా ఈ కోనేరును అభివృద్ధి చేయుటకు అప్పటి పాలక వర్గం ఆమోదం కూడా తెలియజేసింది.ఈ పాత్రుని కోనేరును సుందరీకరణ చేసేందుకు మున్సిపల్ అధికారులు అంచనా వేసి సాధారణ నిధుల నుంచిగాని, ఇతర ప్రభుత్వ నిధుల నుంచి గాని 40 లక్షల రూపాయలు నిధులు ఖర్చు చేసేందుకు పాలకవర్గం సమావేశంలో ఆమోదం తెలిపారు.ఈ పనులకు ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్ వేసి పనులు చేపట్టేందుకు 2021 వ సంవత్సరం 6వ నెలలోనే కౌన్సిల్ తీర్మానం నెంబర్29/2021లో పాలకవర్గం ఆమోదం తెలపడం జరిగింది. కానీ నేటికీ కూడా పాత్రుని కోనేరు అభివృద్ధి పనులను చేపట్టలేదని ఈ పనులు చేపట్టేందుకు ఎందుకు అధికారులు అలసత్వం వహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనాఈ పాత్రుని కోనేరు సుందరీకరణ పై ప్రస్తుత జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, పాలకవర్గ సభ్యులు దృష్టి సారించి పాత్రుని కోనేరును సుందరీకరణ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

ప్రతి విద్యార్థి విషయంలో శ్రద్ధ వహించాలి

లేదంటే ఉపేక్షించేది లేదు : ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీవాస్తవ సమగ్ర దర్యాప్తు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని రావాడ రామభద్రపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిపై అక్కడ పనిచేస్తున్న వార్డెన్, డిప్యూటీ వార్డెన్, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అసితోష్ శ్రీ వాస్తవ అన్నారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవ న్నారు. శనివారం ఆయన మండలంలోని రావాడ రామభద్రపురం టి డబ్ల్యూఏహెచ్ పాఠశాలలో ఈనెల 6న మృతి చెందిన ఏడవ తరగతి విద్యార్థి మృతిపై దర్యాప్తు ప్రారంభించారు. ముందుగా సహ విద్యార్థులతో మాట్లాడి ఏమిజరిగిందని ఆరా తీశారు. జరిగిన విషయం అంత వారు వివరంగా చెప్పారు. విద్యార్థుల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని, వారికి ఆరోగ్యం బాగోలేక పోతే వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ఎవరికి ఏమి జరిగినా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ లేక డిప్యూటీ వార్డెన్ బాధ్యత వహించాల్సిందేనని హెచ్చరించారు. అనంతరం పాఠశాలలో ఉన్న డార్మెటరీ, టాయిలెట్స్, వంటగది, స్టోర్ రూమ్, పరిసరాలు అంతా క్షుణ్ణంగా పరిశీలించారు. ఈయన వెంట ఏటీడబ్ల్యూఓ కె చంద్రబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. తిరుపతి డిప్యూటీ వార్డెన్ ఎల్. గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సుజయ్ నాయనకు కార్పొరేషన్ చైర్మన్ పట్ల హర్షం

విశాలాంధ-సీతానగరం : బొబ్బిలికి చెందిన రాజా రంగారావు కళాశాల విద్యాసంస్థల కరస్పాండెంట్ మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు (సుజయ్ నాయన)కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించడం పట్ల మండల టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు వ్యక్తం చేశారు. మంచి వ్యక్తికి కార్పొరేషన్ చైర్మన్ ప్రకటించడం పట్ల ఉమ్మడి జిల్లాలోని ఎంతోమంది ఆనందం చెందుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుజయ్ నాయనకు అభినందనలు తెలియజేసినట్లు టిడిపి నాయకులు సాల హరిగోపాలరావు, దామినేని భానుప్రసాద్, పెంట సత్యంనాయుడు,రౌతువేణుగోపాల నాయుడు, బొన్నాడ శ్రీరాములు నాయుడు సబ్బాన శ్రీను,బుడితి శ్రీను, జొన్నాడ తేరేజమ్మ,తెంటు వెంకట అప్పలనాయుడు, తేలు చంద్రశేఖర్, పైల నాగభూషణరావు, ఎగిరెడ్డి భాస్కరరావు, కొట్నాణ రామకృష్ణ నాయుడు, ఉడమల సూర్యనారాయణ, బొన్నాడ సత్యనారాయణ, గాజాపు తాతబాబు, వంజరాపునాయుడు, బూరాడ చిరంజీవి, బొమ్మినాయిని లక్ష్మణరావు, వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారణ జరక్కుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రాజేష్ తెలిపారు. శనివారం సాయంత్రం మండలంలోని పెదభోగిలగ్రామంలోని ఎస్సీ కాలనీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా యువత, వాహనదారులు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనదారులు అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి వాహనాలు నడపాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు పెద్ద ఎత్తున నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అన్ని వర్గాలవారు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత డ్రగ్స్ వైపు వెళ్ళవద్దని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు శ్రీనివాసరావు, లక్ష్మణరావులు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు, వాహనదారులు పాల్గొన్నారు.

ఎఐటియుసి జిల్లా కార్యదర్శి, ఉపాధ్యక్షురాలు హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర - బెలగాం/సాలూరు : శనివారం విజయవాడలో జరగనున్న వాలంటీర్ల ఆవేదన సదస్సుకు ముందస్తు చర్యలలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్‌ను శుక్రవారం హౌస్ అరెస్టు చేశారు. అలాగే సాలూరులో పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షురాలు బలగ రాధను కూడా హౌస్ అరెస్టు చేశారు. ఈసందర్భంగా కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 5 నెలలు కావస్తున్నా వలంటీర్లకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయక పోవడం వారికి రావలసిన బకాయిలను చెల్లించక పోవడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని ఇలా ముందస్తు అరెస్టులు చేసి ఉద్యమాలను ఆపలేరని అన్నారు.

నేడు మండల సమావేశం

విశాలాంధ్ర-సీతంపేట : మండల అభివృద్ధి సమావేశం స్థానిక వైటిసి కేంద్రంలో నేడు అనగా 10వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి, మండల అధికారుల ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించబడునని ఎంపీడీవో గీతాంజలి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి మండలంలో ఉన్న అధికారులందరూ పూర్తి సమాచారంతో హాజరు అవ్వాలని సభ్యులు సంబంధించి అన్ని విషయాలను ఈ సమావేశంలో తెలియ పరచాలని సూచించారు. ముఖ్యమైన శాఖలు ఉపాధి హామీ, విద్యుత్, వ్యవసాయం, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్, విద్య, వైద్యం, ఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, వెలుగు, గృహ నిర్మాణ శాఖ, సమస్యలపై సభ్యులు ఎక్కువగా సమస్యలు పై ప్రస్తావించడం జరుగుతోందని ఈ నేపథ్యంలో అధికారులు పూర్తి సమాచారంతో మండల సమావేశానికి హాజరు అవ్వాలని తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు వితరణ

విశాలాంధ్ర-ఎటపాక : అగ్నిప్రమాద బాధితులకు కృపా గాస్పెల్ చర్చ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు ఉయికె పీటర్ సింగయ్య దొర అద్వర్యంలో వితరణ అందించారు. ఎటపాక మండలం కృష్ణవరం లో అగ్నిప్రమాద నీకి గురైన కుటుంబానికి దుప్పట్లు చీరలు బీయ్యం చిన్న పిల్లలకు డ్రెస్సులు కొంత నగదు సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ అగ్నిప్రమాద బాధితులను అందరు ఆదుకోవాలని కోరారు.

టిడిపి సోషల్ మీడియా దుష్ప్రచారంపై తక్షణ చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీకి వైసిపి వినతి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిపైన ఆయన కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తు, వారి ఫోటోలను మార్ఫింగ్‌కు పాల్పడుతున్న టిడిపి సోషల్ మీడియా కార్యకర్తలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం జిల్లా ఎస్పీ ఏస్ వి మాధవ్ రెడ్డికి జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం పాలిస్తున్న కూటమి ప్రభుత్వం పాలనా వైఫల్యాలను, సూపర్ సిక్స్ పథకాలు అమలు కాకపోవడంతో సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్న వైసిపి సోషల్ మీడియా సభ్యులపై, మద్దతుదారులపై రాష్ట్ర వ్యాప్తంగా కూడా అక్రమ కేసులు బనాయించి స్టేషన్లలో పెట్టడం, కిడ్నాప్లు చేయడం, వేధించడం ఇలా పలు విధాలుగా చేయడం జరుగుతుందని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించిన వారందరిపై కూడా ఈ విధంగా కూటమి ప్రభుత్వం దాడులకు దిగుతుండడం నిజంగా రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధంగా పరిపాల సాగటం లేదని రెడ్ బుక్ పాలన, మానసిక వికలాంగ పాలన కొనసాగుతుంది అని ఇది రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన ఐదు నెలల కాలంలోనే అరాచక పాలనను, అన్యాయాలను కొనసాగిస్తూ ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను కూడ గట్టుకుంటుందన్నారు. ఈ ప్రభుత్వం వైఫల్యాలను అరాచకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల ముందు పెడుతూ వాస్తవ విషయాలను ప్రజలకు తెలిసేలా చేస్తున్న సోషల్ మీడియా కార్యకర్తలను లేదా వైసిపి మద్దతు దారులను వేధిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, లోకేష్ సోషల్ మీడియాను అణచివేయాలని చూస్తున్నారన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లా సాక్షి బ్యూరోపై ఈరోజు సాలూరులో తప్పుడు కేసులు బనాయించి వేధిస్తున్న విషయం మీడియా ముఖంగా ఖండిస్తున్నా మన్నారు. జిల్లాలో ఏ ఒక్క సోషల్ మీడియా కార్యకర్తపై కూడా అక్రమ కేసులు బనాయించిన, వేధించిన వారిపై పోరాడటానికి వైసీపీ అధినాయకత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శోభారాణి, జడ్పీటీసీ మామిడి బాబ్జీ, వైస్ ఎంపీపీ బంకూరి రవికుమార్, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఎంపీపీ ప్రతినిధి బాలగ శ్రీరాములునాయుడు, జడ్పిటిసి ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు పాల్గొన్నారు.

డిసెంబరు 3 నుండి శ్యామలాంబ పండుగ ప్రక్రియ ప్రారంభం : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు : సాలూరు పట్టణ గ్రామదేవత శ్రీశ్రీ శ్యామలాంబ అమ్మవారి పండుగ ప్రక్రియ డిసెంబరు 3 నుండి ప్రారంభం అవుతుందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి చెప్పారు. శనివారం తన క్యాంప్ ఆఫీస్‌లో సాలూరు యువరాజు విక్రమచంద్ర సన్యాసిరాజు, మాజీ ఎమ్మెల్యే ఆర్.పి. భంజ్‌దేవ్‌లతో కలసి పండితులు ఖరారు చేసిన పండుగ షెడ్యూల్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఏడాది మే 18, 19, 20 తేదీలలో పండగ జరిపేందుకు పండితులు నిర్ణయం తీసుకున్నారన్నారు. పండగ ప్రక్రియ ఈ ఏడాది డిసెంబరు 3 వ తేదీన గ్రామ దేవతకు పసుపు-కుంకుమలు సమర్పించడంతో ప్రారంభం అవుతుందన్నారు. వచ్చే ఏడాది మే నెల 18వ తేదీన ఉయ్యాల కంబాల, 19న తొలేళ్ల ప్రారంభించుట, 20వ తేదీన సిరిమానోత్సవం ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆర్.పి. భంజ్‌దేవ్ మాట్లాడుతూ త్వరలోనే రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా కులాల ప్రాతిపదికన శ్యామలాంబ జాతర కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. శ్యామలాంబ పండుగ ప్రకటించిన తరువాత సాలూరులో వివాహ శుభకార్యాలు జరపకపోవడం అనాదిగా వస్తున్న ఆచారమన్నారు. రాబోయే ఏడాది మార్చి 14 వరకు వివాహాలు జరిపించుకోవచ్చని ప్రకటించారు. ఆతరువాత పండుగ వరకు వివాహ శుభకార్యాలకు నిషిద్ధ సమయమని తెలిపారు. పండుగ మూడేళ్ల ముందే జరగాల్సి ఉందని కరోనా లాంటి విపత్కర పరిస్థితుల వలన వాయిదా పడిందన్నారు. ప్రజలందరి సహకారంతో పండుగను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే సంధ్యారాణి రాష్ట్ర మంత్రిగా ఉండటం వలన పండుగ ప్రతిష్ఠాత్మకంగా జరుపుతామన్నారు. శ్యామలాంబ ఆలయ అనువంశిక ధర్మకర్త యువరాజు మాట్లాడుతూ పండుగ ఘనంగా నిర్వహించేందుకు ప్రజలందరూ తమ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, శ్యామలాంబ జాతర కమిటీ ఛైర్మన్ అక్కాన అప్పారావు, కూనిశెట్టి భీమ, డబ్బి కృష్ణ, కేతిరెడ్డి చంద్ర, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

మంత్రి సంధ్యారాణి ఎంక్వయిరీ బాధ్యతా రాహిత్యం

- ఏఎన్ఎంలను నియమిస్తామన్న నీ మొదటి సంతకం ఏమైంది?
- మాజీ మంత్రి పుష్పశ్రీవాణి సూటి ప్రశ్న

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని రావాడ రామభద్రపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను మాజీ మంత్రి పాముల పుష్ప శ్రీవాణి శుక్రవారం సందర్శించారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేసిన ఎంక్వైరీ బాధ్యతా రాహిత్యమని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మాజీ మంత్రి పుష్పశ్రీవాణి అన్నారు. ఆమె పాఠశాలను సందర్శించి విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులను, డిప్యూటీ వార్డెనులను విద్యార్థి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మంత్రి సంధ్యారాణి తూతూ మంత్రంగా సందర్శించి వచ్చామా... వెళ్ళామా అనే విధంగా ఉందన్నారు. విద్యార్థి జీవన్ కుమార్ చనిపోతే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందన్నారు. ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు మాట్లాడుతుంటే ఆమె దురుసుగా మీరు ఏమీ మాట్లాడవద్దని అంటూ తండ్రి కోరితేనే రీఎంక్వైరీ అనడం ఎంతవరకు వాస్తవమని ప్రశ్నించారు. విద్యార్థి మృతి పట్ల ఉన్న అనుమానాన్ని నివృత్తి చేసి, బాధ్యులపై తగు చర్యలు తీసుకోని ప్రజలకు భరోసా ఇచ్చే బాధ్యత మీపై లేదా అని అన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎం లను నియమిస్తామని పెట్టిన మీ మొదటి సంతకం ఐదునెలలైనా నెరవేరలేదా అని అన్నారు. తండ్రి కృష్ణారావుకు ప్రత్యక్షంగా కోడ్ ఉన్నదని భరోసా ఇవ్వని మీరు పరోక్షంగానైనా ఏమి భరోసా ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చి ఈ ఐదు నెలల్లో 8 మంది విద్యార్థులు ఆశ్రమ పాఠశాలల్లోనే మృతిచెందారని, వారికి ఏమి న్యాయం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐటిడిఏలలో విద్యార్థి మరణాలపై ఆదిలోనే సమీక్ష నిర్వహించి, అధికారులకు కఠిన ఆదేశాలు ఇస్తే ఈవిధంగా జరిగి ఉండేదాఅని ఆమె తెలిపారు.

పిఎంఎస్ఎంఎ టీకా కార్యక్రమాలను డా. జగన్మోహన్ పరిశీలన

విశాలాంధ్ర-బెలగాం : గర్భిణీ, శిశు ఆరోగ్య కార్యక్రమాలను వైద్య, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో సమగ్రంగా నిర్వహిచాలని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. అర్బన్ హెల్త్ సెంటర్, చర్చివీదిలో పిఎంఎస్ఎంఎ, 20వ వార్డు అంగన్వాడీ సెంటర్లో టీకా కార్యక్రమాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిఎంఎస్ఎంఎ లో గర్భిణీలకు వైద్యాధికారి, వైద్య సిబ్బంది చేపడుతున్న ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలను రికార్డులో, మాతాశిశు ఆరోగ్య సంరక్షణ కార్డుల్లో పరిశీలించారు. హీమోగ్లోబిన్, బిపి, షుగరు, థైరాయిడ్, బ్లడ్ గ్రూప్ పరీక్షల నివేదికలను పరిశీలించారు. అల్ట్రా స్కాన్, టిఫా స్కాన్ సకాలంలో చేయిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా క్షయ నిర్ధారణ పరీక్షల వివరాలపై అడిగారు. ప్రస్తుత తనిఖీల్లో కొత్తగా హైరిస్క్ సమస్యలున్న వారిని ఎవరినైనా గుర్తించారా, ఇంతవరకు ఎంత మంది హైరిస్క్ గర్భిణీలు ఉన్నారు, వారి ఆరోగ్య విషయంలో ఏ విధమైన చర్యలు చేపడుతున్నారని ఆరా తీశారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన గర్భిణిలతో మాట్లాడి పౌష్టికాహారం సరిగా తీసుకోవాలని ఐరన్, కాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలని సూచించారు. డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ ప్రతీ నెలా గర్భిణీల ఆరోగ్య తనిఖీల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరికీ పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు జరిపి వివరాలు ఎంసిపి కార్డులో నమోదు తప్పనిసరి అని జిడిఎం, టిబి స్క్రీనింగ్ జరపాలని సూచించారు. ఆ పరిధిలో ఉండే అంగన్వాడీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని హైరిస్క్ గర్భిణీ వివరాలను సమీకరించి వైద్య సిబ్బంది సమన్వయంతో ఆరోగ్య పర్యవేక్షణ చేయాలన్నారు. టిహెచ్ఆర్ పౌష్టికాహారం గర్భిణీలు సరిగా వినియోస్తున్నారా లేదా గృహ సందర్శన చేసి గమనించాలన్నారు. సురక్షిత కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. 20వ వార్డులో టీకా కార్యక్రమాన్ని పరిశీలించి టీకా కార్డులు తనిఖీ చేసి, సకాలంలో పిల్లలకు టీకాలు వేస్తున్నారా లేదా అని తేదీలను పరిశీలించారు. వ్యాక్సిన్ వివిఎం పరిశీలించారు. పిల్లల్లో శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ పి. లావణ్య, సూపర్వైజర్ బి. పుష్ప, వైద్య , అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వంతెన నిర్మాణం జరిగినా నారాయణపురం బస్సును ఎందుకు వేయరు?

బలిజిపేట మండల ప్రజలు ప్రశ్న

విశాలాంధ్ర-బలిజిపేట : నారాయణపురం నుండి గౌరీపురం మీదుగా పార్వతీపురం బస్సును ఎందుకు వేయడం లేదని బలిజిపేట మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను ప్రశ్నిస్తున్నారు. బలిజిపేట మండలంలోని నారాయణపురం-గౌరీపురం గ్రామాల మధ్య సువర్ణ సువర్ణముఖి నదిపై ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వంతెన నిర్మాణము 2017లో ప్రారంభించి, 2024 నాటికి నిర్మాణం పూర్తిచేశారు. ఇంతవరకు ఈ వంతెనపైనుండి ప్రైవేటు వాహనములు, లారీలు, ఆటోలు, టిప్పర్లు, ట్రాక్టర్లు తదితర వాహనములు నడుపుతున్నారు తప్ప ఆర్టీసీ అధికారులు బస్సులు నడపనందున ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. ఇంతకుముందు గౌరీపురం నుండి పార్వతీపురానికి బస్సులు నడిపేవారు. పార్వతీపురం జిల్లా అయినప్పటి నుండి బస్సులు నడపలేదు. పార్వతీపురంజిల్లా కేంద్రానికి వెళ్లాలంటే బలిజిపేట-బొబ్బిలి మీదుగా మీదుగా ఎన్నో వ్యయ ప్రయాసల నోర్చి పార్వతీపురం వెళ్ళవలసి వస్తుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా నిర్మించిన వంతెన పైనుండి బలిజిపేట నారాయణపురం గౌరీపురంమీదుగా పార్వతీ పురంనకు 30 కిలోమీటర్లు దూరంలో ఉంటుందని, చుట్టూ తిరిగి 60 కిలోమీటర్ల పైబడి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంద న్నారు. అదేవిధంగా కొత్త వంతెనపై నుండి పాలకొండ, వీరఘట్టం, వంగర మీదుగా బలిజిపేటకు 40 కిలోమీటర్ల దూరం ఉంటుందని ఇటువైపు కూడా బస్ సౌకర్యం వేయాలని రెండు రహదారులో అధికారులు, స్థానిక శాసనసభ్యులు, రాజకీయ నాయకులు స్పందించి రహదారులకు బస్సు సౌకర్యం కల్పించాలని బలిసిపేట మండల ప్రజలు కోరుకుంటున్నారు. దీనిపై అధికారులు స్పందించి తక్షణమే ప్రజలకు తక్కువ దూరంలో వెళ్లే విధంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు,ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజాపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రజా సమస్యల పరిష్కారానికినవంబర్ 8 నుంచి 14వతేది వరకు జరిగే ప్రజాపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండని సిపిఎం పట్టణ కమిటి కార్యదర్శి గొర్లి వెంకటరమణ,పట్టణ కమిటీ సభ్యులు పాకల సన్యాసిరావు, బంకురు సూరిబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు ఆధ్వర్యంలో 24,25.వ.వార్డులలో గోడపత్రిక విడుదల చేసిఇంటింటికి కరపత్రములు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూవిద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీలు భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని,విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని,ఉద్యోగులు తొలగింపు విరమించుకోవాలని, మహిళలపై, మైనార్టీలపై, దళితులపై దాడులు అత్యాచారాలు అరికట్టాలని, పోలవరం నిర్వాసితులకు పరిహారం ప్యాకేజీ ఇచ్చి, ప్రాజెక్టును పూర్తి చేయాలని, రాజ్యాంగ వ్యతిరేక జమిలీఎన్నికలువద్దన్నారు.

ఘనంగా ఏటిఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఎటపాక : ఘనంగా ఏటిఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎటపాక ఏహెచ్ఎస్ నల్లకుంట పాఠశాల ఆవరణలో శనివారం ఏటిఏ ఆవిర్భావ దినోత్సవ నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి రామకృష్ణ పాల్గొని జెండా ఆవిష్కరించారు. మాట్లాడుతు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఏ టీ ఏ సంఘం ఏర్పాటు చేసి పుష్కర కాలం 12 సం.రాలు పూర్తి చేసుకుంటున్న సందర్భాన్ని గుర్తు చేసారు. ఏటిఏ సంఘం ఏర్పాటు చేయుటకు అప్పుడున్న పరిస్థితులు సమస్యలను గుర్తుచేస్తు ఏటీఏ సంఘం ఏర్పాటు చేసి సాధించిన విజయాలు నేటి తరం ఉపాధ్యాయులకు తెలియజేసారు. 5వ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఆదివాసీ అభ్యర్థులతోనె భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెం.3 ప్రత్యామ్నాయంగా "ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని అన్నారు. ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న నేటి ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబు పాడేరు ప్రాంత పర్యటనలో ఉన్నప్పుడు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 3ను మరలా పునరుద్ధరిస్తానని, వారిఇచ్చిన హామీలు నిలబెట్టుకోని ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులకు తగు న్యాయం చేయాలని కోరారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు చట్టాలను ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కాకా శివశంకర్, పండ కిరణ్ కుమార్, తుర్రం రజిని, సంఘం గంగాభవాని, కట్టం వెంకటేశ్వర్లు, మానే ప్రవీణ్, ఇరకం కాంతారావు, సోడె శ్రీను, అప్క నాగేశ్వరరావు,కుంజ బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి : ఎస్సై భూషణం

విశాలాంధ్ర-గంగవరం : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని ఎస్సై డి. భూషణం అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగామండల స్థాయిలో విద్యార్థులకు, యువతకు క్యారమ్స్, చదరంగం, వ్యాసరచన పోటీలు నిర్వ హించిన సందర్భంగా విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంశనివారం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై భూషణం మాట్లాడుతూ యువత,విద్యార్థులు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో యువత పాల్గొనాలన్నారు. గిరిజన విద్యార్థులకు ఎన్నో అవకాశాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రధానంగా బాలికలు బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని బాల్య వివాహాలు కారణంగా అనేక అనర్థాలు జరుగుతున్నాయని బాల్య వివాహాలను వ్యతిరేకించాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా పోటీల విజేతలకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వరలక్ష్మి పిడి నాగమణి డిప్యూటీ వార్డెన్ లావణ్య ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ మండల మహాసభ సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-బలిజిపేట : మండలంలోని బలగర గ్రామంలో సీపీఎం పార్టీ జెండాను సీనియర్ నాయకులు వంజరాపు సత్యం నాయుడు ఆవిష్కరించారు. ఆల్ ఇండియా సెక్రెటరీ కామ్రేడ్ సీతారామ ఏచూరి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. మండల మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రెడ్డి వేణు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వాలు చేయకుండా ప్రజల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొడుతున్నారు. మండల మహాసభలో రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం బలిజిపేట మండల కమిటీ కృషి చేయాలని ఆ దిశగా ఆలోచన చేయాలన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఇందిర మాట్లాడుతూ రాష్ట్రంలో మంచినీరు లేదుగానీ తాగడానికి మద్యం పుష్కలంగా అమ్ముతున్నారన్నారు. నిత్యవసర వస్తువు ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మన్మధరావు, కమిటీ సభ్యులుగా బద్దన బానుమూర్తి, నల్ల ఈశ్వరరావు, దన్నాన త్రినాధ,బలరాము వెంకటస్వామి, సాంబమూర్తి, వేణుగోపాల్, సాంబమూర్తి, గేదెల సత్యనారాయణలను కమిటీ సభ్యులుగా ఆహ్వానితులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వంజరపు సత్య నాయుడు అప్పల నరసమ్మ దుర్గారావు జగన్నాథం మజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అపార్ కార్డుల కోసం నలిగిపోతున్న విద్యార్థులు....

ఊరట కలిగించిన కేంద్రం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేకం అపార్ కార్డుని రూపొందించిది, అయితే ఈ కార్డును తయారు చేసేందుకు, ఆధార్, స్కూల్ రికార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో పలువురు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ కార్డు, స్కూల్ రికార్డ్సలో విద్యార్థుల వివరాలు ఒకేవిధంగా లేకపోవడంతో విద్యార్థులు ఆధార్ సెంటర్ల చుట్టు, ఆధార్‌కి ప్రామాణికంగా బర్త్ సర్టిఫికెట్ కావాలనడంతో, దానికోసం సచివాలయాల చుట్టు తిరుగుతున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వంపై సమస్యలన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఎమ్ఇఓలకు, పాఠశాల హెచ్ఎమ్‌లకు స్కూల్ రికార్డులను సరిచేసేందుకు కొంత వెలుసుబాటు కల్పించింది. వీటిలో పంచాయితి సెక్రెటరీ ఇచ్చిన బర్త్ సర్టిఫికేట్, విద్యార్థుల తల్లిదండ్రుల పూచికత్తు మరియు తల్లితండ్రుల అదార్ కార్డులు ఉండాలంటూ నియమాలు విధించింది. ఇదే విషయమై చాలామంది తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇప్పుడు సచివాలయాల్లో బర్త్ సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుంకుటే సుమారు నెలరోజుల సమయం పడుతుందని, బర్త్ సర్టిఫికేట్ విషయంలో కొంత వెలుసుబాటు కల్పిస్తే పనులు త్వరగా అవుతాయని తెలిపారు.

గర్భిణీలకు పళ్ళు, ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-కొమరాడ : ప్రతి ఏడాది కార్తీక మాసంలో గర్భిణీలకు ఆహారం పళ్ళు విక్రమపురం సర్పంచ్ కే.శైలజ చేతుల మీదుగా పంపిణీ చేశారు. శనివారం రామభద్రపురం కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వివిధ తనిఖీలు కోసం వచ్చిన గర్భిణీలకు పళ్ళు భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలజ మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్తీక మాసంలో గర్భిణీలకు భోజనం పళ్ళు అందజేసి వారి ఆకలి తీర్చేందుకు కొంతమేరకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మారుమల గిరిజన ప్రాంతాల నుంచి వివిధ తనిఖీలు కోసం గర్భిణీలు వస్తూ ఆకలితో ఉండాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కొంతమంది దాతలు గర్భిణీలకు దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఆకలితో ఉండకుండా అప్పుడప్పుడు ఇలాంటి భోజన కార్యక్రమాలు అందజేయడం చాలా సంతోషకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వివిధ పరీక్షలు కోసం వస్తున్న గర్భిణీలకు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించాలని కోరారు. గర్భిణీలకు భోజన సదుపాయం లేకపోవడంతో ఉదయం వచ్చి సాయంత్రం వరకు ఆసుపత్రి వద్ద పడికాపులు కాయడంతో వారు ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు. భోజన సదుపాయం కల్పించిన సర్పంచ్‌కు గర్భిణీలు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కే మల్లిబాబు సత్య సాయి బాబా భక్తులు నంగి రెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా సభ్యత్వం ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగం

సభ్యత్వ నమోదులో వేగం పెంచిన తెదేపా శ్రేణులు
తెదేపా నాయకులు నాగభూషణం, ఆనంద్

విశాలాంధ్ర-చింతపల్లి : సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేగం పెంచారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం అధిక సభ్యత్వ నమోదుతో వేగంగా పూర్తిచేసేందుకు పార్టీ శ్రేణులు సమయత్తమయ్యాయి. ఈ క్రమంలో తెదేపా శ్రేణులు గ్రామ గ్రామాన సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో ఆపార్టీ అరకు పార్లమెంట్ టీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జోరుగా సాగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా సభ్యత్వం ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగమని, ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

గ్రామీణ ఎస్ఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు

విశాలాంధ్ర-పార్వతీపురం : మండలంలోని నర్సిపురం గ్రామానికి దగ్గరలో పార్వతీపురం గ్రామీణ ఎస్సై సంతోష్ కుమారి వాహనాలను తనిఖీచేశారు. శనివారం నాడు జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టారువాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడంతో పాటు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను తీసుకుని వెళ్ళవద్దని ఆటో డ్రైవర్లకు సూచించారు. వాహన దారులు నిర్ణీతవేగంతో వెళ్లి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో పెరుగు తున్న సైబర్ నేరాలపై కూడా వాహనదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మద్యం తాగి వాహనాలను నడపవద్దని కూడా తెలియజేస్తున్నారు. ప్రతి ఒక్కరూ జిల్లాఎస్పీ సూచనలు పాటిస్తూ రోడ్డు నియమ నిబంధనలు ఆచరించి ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవకోటి

విశాలాంధ్ర - కొమరాడ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుగుదేశం దేశం పార్టీ కోసం కష్టపడిన మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ని రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులైన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ అధారిటీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ అరుకు పార్లమెంట్ రైతు కమిటీ అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నమ్ముకున్న వారికి ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్క కార్యకర్త ఓపిగ్గా సహనంగా ఉండాలని భవిష్యత్తులో ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భవిష్యత్తులో తప్పని సరిగా అమలుచేసే దిశగా పనిచేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు.

కురుపాం ఘనంగా అయ్యప్పస్వామి అంబుళం పూజ

విశాలాంధ్ర-కురుపాం:స్థానిక శోభలతాదేవి కోలనీకి చెందిన గుడిపేల శివస్వామి శనివారం ఆయన నివాసంలో అంబుళం పూజ ఘనంగా నిర్వహించారు. శ్రీధర్మశాస్తా అయ్యప్ప సన్నిధానం గురుస్వామిలు పాడి ప్రభాకర్ స్వామి, కొత్త కోట సూర్యారావు గురుస్వామి ఆధ్వర్యంలోఉత్సవ విగ్రహాలకు అభిశేకం, కళశ పూజ, అంగపూజ, మండప పూజ వేదమంత్రాలతో చేపట్టారు. కురుపాం పరిశర సన్నిదానాల స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో భజన, పూజలు నిర్వహించారు.

సింగరాళ్లపాడులో టీటీడీ సామూహిక కుంకుమ పూజలు

విశాలాంధ్ర-గొలుగొండ : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా మండలంలోని చింతలపూడి పంచాయతీ సింగరాళ్లపాడు (లొద్దిపాకలు) రామాలయంలో ఈనెల 5 నుండి ప్రత్యేక భజన ప్రవచన కార్యక్రమాలను చేపట్టారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార ప్రవచనకర్త డి పద్మరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ గ్రామానికి చెందిన సుమారు 15 మంది దంపతులు పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చివరిగా శనివారం రాత్రి రామాలయంలో భజన ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్మ కార్యక్రమాలు, కార్తీక మాస విశిష్టత సామూహిక కుంకుమార్చన ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. ఐదు రోజులపాటు గ్రామంలో నిర్వహించిన భజన ప్రవచన కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు సైతం సాంప్రదాయ వస్త్రాలను ధరించి పూజ భజన కార్యక్రమాలలో పాల్గొనడం విశేషం.

మండలంలో తెదేపా క్రియాశీల సభ్యత్వాల నమోదు ప్రక్రియ

విశాలాంధ్ర-జీకే వీధి : టీడీపీ జిల్లా ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి అదేశాలమేరకు గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయితీ గ్రామంలో టీడీపీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయటం జరిగిందినీ మండల వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనందరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకోవడం వలన వచ్చే లబ్ది గురించి వీవరించడం జరిగింది. ప్రతి ఒక్కరు సభ్యత్వం పొందడం వలన ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ ఏదైనా జరిగిన ఏడల మట్టీ ఖర్సుల క్రింద పదివేల రూపాయలు వెంటనే ఇవ్వడం జరుగుతుందని, బీమా కింద 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్, వైద్యం ఖర్చులు సభ్యత్వం తీసుకున్నవారికి మాత్రమే అర్హులన్నారు. మిగతా అర్హత కలిగిన వారందరు సభ్యత్వం పోదాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా గతుకుల రహదారులు

- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు
- చోద్యం చూస్తున్న పాలకులు, అధికారులకు

విశాలాంధ్ర-చింతపల్లి : పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా మన్య ప్రాంతంలోని మారుమూల ప్రాంత రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా తయారయింది. మండలంలోని కొత్తపాలెం - కడశిల్ప గ్రామాల మార్గంలోని రహదారి అద్వానంగా తయారైందని, ప్రజా ప్రతినిధులు, అధికారులను వేడుకుంటున్నా పట్టించుకునే నాధులే కరువయ్యారని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు పలువురు మాట్లాడుతూ వివిధ అవసరాల నిమిత్తం తమ గ్రామాల చుట్టుపక్కల ఉన్న ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే ఈ గతుకుల రహదారిపై ప్రయాణించడం ప్రమాద భరితంగా ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రస్తుతం ఈ రహదారి అస్తవ్యస్తంగా మారి ప్రయాణమంటేనే విసుగు పుట్టే విధంగా తయారయ్యిందన్నారు. నిత్యం వివిధ గ్రామాల ప్రజలు, మండల అధికారులు ఈ రహదారి మీదు గానే ప్రయాణిస్తారని, గత కొద్ది రోజులుగా అల్పపీడన ప్రభావాల కారణంగా కురిసిన వర్షాలకు రహదారి గతుకులమయంగా మారి గుంతలలో నీరు చేరి ప్రయాణాలు ప్రయాసగా మారాయనీ, అదే క్రమంలో కడ శిల్ప సమీపంలో ఉన్న వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని ప్రమాదాల బారిన పడుతున్నామని ఈ ప్రాంతీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది అధికారులు, పాలకులు వచ్చి పోతున్నా, తమ ప్రాంతంలో రహదారి సమస్య పరిష్కారానికి ఏ ఒక్కరూ కృషిచేసిన పాపాన పోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చొరవ చూపి ఈ రహదారి పునర్నిర్మాణానికి కృషి చేయాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

కాఫీ, జీడి పంటలను దళారీ వ్యవస్థ నుండి కాపాడాలి

కలెక్టర్‌కి, ప్రభుత్వానికి విజ్ఞప్తి
సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బోనంగి చిన్నయ్యపడాల్

విశాలాంధ్ర-గొలుగొండ : గిరిజనులు పండిస్తున్న కాఫీ జీడి పంటలను దళారీ వ్యవస్థ నుండి కాపాడాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బోనంగి చంద్రయ్యపడాల్ కలెక్టర్‌ను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలో సిపిఎం పార్టీ 7వ జిల్లా మహాసభలను మండల కమిటీ సభ్యులు సాన అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ సిపిఎం పార్టీ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాల వల్ల గిరిజన ప్రాంతంలో గిరిజనులు పండిస్తున్న జీడిమామిడి కాఫీ రైతులకు దళారీ వ్యవస్థ నుండి ప్రభుత్వాలు కాపాడు లేకపోతున్నాయని మండిపడ్డారు. కొయ్యూరు మండలంలో 30 వేల కుటుంబాలు జీడి మామిడి తోటలపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అదేవిధంగా ముంచంగి పుట్టు మండలంలో 4వేల కుటుంబాలు, అనంతగిరిలో 5వేల కుటుంబాలు జీడి మామిడి రైతులు ఉన్నారని సంవత్సరానికి ఒక్కసారి వచ్చే పంట దళారుల చేతుల్లోకి వెళ్లిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఐటీడీఏ పరిధిలో కాఫీ రైతులు రెండు లక్షలపైగా ఎకరాలు సాగుచేస్తున్నారని గుర్తు చేశారు. జీడి మామిడి కాఫీ రైతులు ఆదాయం మీద దళారులు కనపడిందని వాటిని చూడవలసిన అధికారులు ప్రభుత్వము పట్టించుకోలేదని ఆయన విమర్శించారు ఇటీవల కాలంలో కాఫీ రైతులకు ఇవ్వవలసిన ప్రోత్సాహం నిధులు ఐదు కోట్లు రూపాయలు 10,000 మంది కాఫీ రైతులకు ఇవ్వకుండా ఐటీడీ అధికారులు పక్కన పెట్టారన్నారు. కాఫీ జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని దళారీ వ్యవస్థ నుండి కాపాడాలని లేదంటే రైతులతో చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని ఈసందర్భంగా హెచ్చరించారు. ముందుగా మూడు సంవత్సరాల కార్యదర్శి నివేదిక మండల కార్యదర్శి సూరిబాబు ప్రవేశపెట్టారు

అనంతరం నూతన మండల కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది. మండల కార్యదర్శిగా సూరిబాబుని ఏకగ్రీవంగా మండల మహాసభ ఎన్నికలు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ప్రసాదు చిట్టిబాబు శంకర్రావు టి చిట్టిబాబు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వన మహోత్సవ అన్న సమారాధన

నృత్యాలతో అలరించిన స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థినిలు
వసతి గృహ అధికారులను సన్మానించిన విద్యార్థినిలు

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థుల వన మహెూత్సవ అన్న సమారాధన ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆశ్రమ వసతి గృహ అధికారి తిరుపతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వన మహెూత్సవ అన్న సమారాధన కార్యక్రమానికి విచ్చేసిన వివిధ ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు వసతిగృహ అధికారులను ఈ సందర్భంగా దుస్సాలువాలతో సత్కరించారు. అదే క్రమంలో విద్యార్థిని, విద్యార్థులు వివిధ క్రీడలతో ఉత్సాహంగా సందడి చేశారు. దింసా నృత్యాలు, పాటలు, నాట్యాలు చేసి ఆహుతులను అలరించారు. మధ్యాహ్నం వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆశ్రమాల వసతి గృహ అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై విచారణ చేపట్టండి : పీఓ అశుతోష్ శ్రీవాస్తవ

విశాలాంధ్ర-పార్వతీపురం : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి నిమ్మక జీవన్‌కుమార్ మృతిపై విచారణ చేపట్టాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. ఇందుకు బృందం ఏర్పాటుకు ఆదేశాలు జారీచేశారు. జియమ్మవలస మండలం రావాడ రామభద్రపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో 7వ తరగతి విద్యార్థి మృతి చెందిన సంగతి విదితమే. అందులోభాగంగా పీఓ శనివారం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పాఠశాలను తనిఖీ చేసి జీవన్ కుమార్ మృతిపై విద్యార్థులు, హెచ్ ఎం, ఉపాధ్యాయులు, వైద్యాధికారితో చర్చించారు. అనంతరం పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వసతి గృహం, కిచెన్, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలో అందుతున్న నాణ్యమైన విద్య , వైద్య సదుపాయాలు, పోషక విలువలు కూడిన ఆహారంపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులు మృతి చెందడం పట్ల సిబ్బందిపై పీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కారాదని, అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వసతి గృహాలోని విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయాలని, ఆరోగ్యం లేని వారిని ముందుగా గమనించి అవసరమైన మందులను అందించాలని సూచించారు. ఈ పర్యటనలో హెచ్ఎం ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారికి కూత వేటు దూరంలో ఉన్నా రోడ్డుకు నోచుకోని చాపగడ్డ కుమ్మరవీధి

విశాలాంధ్ర-జీకే వీధి : రింతాడ గ్రామ పంచాయితీ కుమ్మరివీధి లో జనసేన పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్,(సిద్దు) ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, అరకు పాడేరు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్ గ్రామ పర్యటనలు పాల్గొని గ్రామస్తుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ. మూడు దఫాలుగా వైసిపి పార్టీని నమ్మి ఓట్లు వేసి గెలిపించుకున్నాం కానీ మా గ్రామానికి ఎటువంటి అభివృద్ధి చెందలేదు. గత ప్రభుత్వ నాయకులకు గ్రామ సమస్యలు కోసం ఎన్నో సార్లు చెప్పిన సమస్యలను పరిష్కరించలేదు. మా గ్రామానికి కేవలం మా ఓట్లు వేయించుకోవటం కోసమే వస్తారు కానీ గ్రామంలో సమస్యల కోసం అయితే ఇప్పటిదాకా ఏ నాయకులు రాలేదు మా సమస్యలు చెప్పిన పట్టించుకునే నాథుడే లేదన్నారు. గ్రామంలో ముఖ్యంగా రోడ్డు సదుపాయం లేనందువలన అనేక ఇబ్బందులకు గురవుతున్నాం. అలాగే మంచినీటి సమస్య. డ్రైనేజీ. ఇంకా మరెన్నో సమస్యలతో మా గ్రామస్తులంతా చాలా ఇబ్బందిపడుతున్నాం. మా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను కూటమి ప్రభుత్వం జనసేన పార్టీ నాయకులకు ఒకసారి మా సమస్యలను తెలియజేయాలని మా గ్రామస్తులంతా ఏకమై జనసేన నాయకులైన మిమ్మల్ని పిలవటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, అరకు పాడేరు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్. గొర్లె వీర వెంకట్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆదేశాలను ఆశలను నెరవేర్చటానికి పాడేరు జనసేన పార్టీ ఇంచార్జ్ డా!.వంపూరు గంగులయ్య ఆదేశాలను అనుసరిస్తూ మండలంలో ప్రతి గ్రామానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామ పర్యటనలో పాల్గొని గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వ దృష్టిలో పెడుతున్నాం అన్నారు. ప్రభుత్వం దృష్టిలో పెట్టి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు పాంగి చంటిబాబు. కొర్రా రాజు. గెమ్మెల యేసుబాబు, వంతల రాజు, కొయ్యం రామారావు, గ్రామస్తులు, పాంగి దనర్జునా కొర్రా చందరావు పాంగి సత్యారావు. పాంగి గోవర్ధన్ తదితరులు పాల్గున్నారు.

రఘువర్మ విజయం కోసం కలిసికట్టుగా శ్రమిద్దాం

మన్యం జిల్లా ఏపీటిఎఫ్ కార్యవర్గ సమావేశంలో నిర్ణయం

విశాలాంధ్ర-పార్వతీపురం : మన్యం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు మర్రాపు మహేష్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి నల్ల బాలకృష్ణరావు అధ్వర్యంలో జరిగింది. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈసమావేశానికి హాజరై సభ్యత్వ నమోదు, విద్యారంగ సమస్యలపైన చర్చించి తదుపరి తీసుకోవలసిన చర్యలపై వారివారి అభిప్రాయాలను తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియలో పాల్గొన్న కార్యకర్తలని జిల్లా శాఖ అభినందిస్తూ భవిష్యత్తులో ఓటర్ జాబితా విడుదలైన నుంచి ప్రచార ప్రక్రియను ముమ్మరం చేయాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిలుపునిచ్చారు. ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు బంకురు జోగినాయుడు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ రఘువర్మ గత ఐదున్నర సంవత్సరాలు కాలంలో ఉపాధ్యాయులు పక్షాన పోరాడిన తీరుని వివరించి, కరోనా సమయంలో ఉపాధ్యాయ కుటుంబం పెద్దఎత్తున నష్టపోయిన సందర్భంలో ప్రతి ఉపాధ్యాయ కుటుంబాన్ని సందర్శించి తన సానుభూతి తెలియజేయడమే కాకుండా పెన్షన్లు కారుణ్య నియామకాలు పొందడంలో సహకరించారన్నారు. ఆయన విజయానికి పాటుపడాలని జిల్లాశాఖ అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, కార్యకర్తలను కోరారు.

గోపాష్టమి సందర్భంగా గోవుకు పూజ, పల్లకి సేవ

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండ ఏనుగుబైల్ గ్రామంలో గోపాష్టమి సందర్భంగా గోపూజ నిర్వహించి స్వామివారి పల్లకి సేప చేశారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల్లో పల్లకిని ఊరేగించారు. పల్లకిని ఊరేగిస్తున్న వీధులలో భక్తులు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. ఈ సందర్భంగా సమరసత సేవ ఫౌండేషన్ గొర్లె గణేశ్వరరాజు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ గోపాష్టమి విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కీ.శే సద్గురు కాంతానంద స్వాముల వారి ధర్మపత్ని గొరగలి లక్ష్మి, సద్గురువర్యులు గొర్లె రామయ్యస్వామి, ఫారెస్ట్ సెక్షన్ అధికారి పుడిగి వివేకసందరావు, సమరసత సేవా ఫౌండేషన్ మండల సంయోజక్ కొర్ర రాము, వంవాసి మండలం ప్రముఖ్ ఆడారి సుహాషిణి భక్తులు, ఆలయ సేవకులు పుచ్చకాయల బాబురావు, మటుల జ్ఞానమ్మ, తర్ల ఉమా మహేశ్వర్, యశోద సర్వేష సుధ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.